

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువత యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | శనివారం 16, మే 2026 | సంపుటి :16 సంచిక :50 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



## నీట్ విద్యార్థి రితిక్ ఆత్మహత్యకు బాధ్యులెవరు?: ప్రియాంక గాంధీ

నీట్ యూజీ 2026 పరీక్ష రద్దుతో ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన విద్యార్థి రితిక్ మిశ్రా ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. పరీక్ష రద్దుతో తీవ్ర మానసిక వేదనకు గురైన రితిక్ బలవన్మరణానికి పాల్పడినట్లు బాధిత కుటుంబం ఆరోపి స్తోంది. విద్యార్థి ఆత్మహత్య ఘటనపై ప్రతిపక్ష పార్టీలు, పలువురు రాజకీయ ప్రముఖులు స్పందిస్తున్నారు. 2



## పార్లమెంటరీ నిబంధనలకు విరుద్ధంగా రాహుల్ విదేశీ పర్యటనలు.. కిరణ్ రిజిజు

లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శుక్రవారనాడు ఆందోళన వ్యక్తం చేశారు. 2

# యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్: రాజ్‌నాథ్



యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్ అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. ఆర్థిక, వ్యవసాయ శాఖల్లో డ్రోన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఏపీలో రూ.480 కోట్లతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రారంభిస్తున్నా మని చెప్పుకొచ్చారు. ఈ రోజు(శు క్రవారం) పుట్టపర్తిలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీఎం చంద్రబాబు పర్యటించారు. పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. 2

# పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. లీటర్ పెట్రోల్, డీజిల్‌పై రూ.3కు పైగా పెంచాయి. ఈ ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వస్తాయని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేశాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. 2





## హైదరాబాద్‌కు హైస్పీడ్ రైలు కనెక్టివిటీపై తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్





హైదరాబాద్,

హైస్పీడ్ రైలు కారిడార్లపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు ఈరోజు (శుక్రవారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముంబై, చెన్నై, బెంగళూరుకు హైస్పీడ్ రైలు కనెక్టివిటీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్ర రైల్వేశా ఖతో కలిసి డీపీఆర్‌లు సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047కు హైస్పీడ్ రైల్ ప్రాజెక్టులు కీలకమని చెప్పుకొచ్చారు. పారిశ్రామిక, ఐటీ, పర్యాటక రంగాలకు ఈ ప్రాజెక్ట్‌తో ప్రయోజనకరమని తెలిపార హైదరాబాద్ -- పుణె -- ముంబై కారిడార్‌లకు



సంబంధించిన డీపీఆర్ సిద్ధం చేయాలని మార్గ నిర్దేశం చేశారు. 671 కిలోమీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. తెలంగాణలో 93 కిలోమీటర్లమేర భూసేకరణ అవసరమని తెలిపారు. హైదరాబాద్ -- బెంగళూరు, చెన్నై కారిడార్లకు 123 కిలోమీటర్ల భూసేకరణ కావాలని చెప్పారు. రైల్వేశాఖల సమన్వయంతో ఈ ప్రాజెక్టు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. భూసేకరణ, కనెక్టివిటీ, మౌలిక వసతులపై చర్యలకు సీఎస్ రామకృష్ణరావు ఆదేశాలు జారీ చేశారు.



## అందుకే వాళ్లకు వణుకు పుడుతుంది: టీపీసీసీ చీఫ్

కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు దొంగ ఓట్లతో గెలిచారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. అందుకే వాళ్లకు వణుకు పుడుతుందన్నారు. 2



## అజ్ఞాతంలో బండి భగీరథ్.. స్పందించిన బాధితురాలి తల్లి

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు అయింది.

## ఇంధన ధరలు పెంపును రాజకీయంగా వాడుకుంటున్న పార్టీలు



పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పని పాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు.

## ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి అన్యాయం చేశారు: పొన్నం

హైదరాబాద్:

దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్త య్యే వరకు అందరూ ఊహించిన విధం గా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎన్ని కలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమా ణ స్వీకారం కూడా కాకముందే దేశ



ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యా యం చేసిందని దుయ్యబట్టారు. శనివారం పొన్నం తన ఫేస్ బుక్ ఖాతాలో పోస్టు చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బం డి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించా రని, నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు ఎలా పెంచిందని ప్రశ్నించారు. గతంలో యూపిఏ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్న నరేంద్ర మోడీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరించేవారని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.



## క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలుగా గుర్తించి ముందుకు సాగుతున్నాం : శ్రీధర్ బాబు

# పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు





న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. లీటర్ పెట్రోల్, డీజిల్‌పై రూ.3కు పైగా పెంచాయి. ఈ ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వస్తాయని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేశాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. 2024, మార్చి నుంచి పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎటువంటి మార్పు లేదు. ఆ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు వీటి ధరలను లీటర్‌కు రూ. 2 మేర ఆయిల్ కంపెనీలు తగ్గించిన విషయం విదితమే. మరో వైపు నయారా, షెల్ వంటి ప్రైవేట్ రిఫైనరీలు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు.. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే.

## నీట్ విద్యార్థి రితిక్ ఆత్మహత్యకు బాధ్యులెవరు?: ప్రియాంక గాంధీ

ఉత్తర్ ప్రదేశ్: న్యూస్‌వార్ ప్రతినిధి

నీట్ యూజీ 2026 పరీక్ష రద్దుతో ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన విద్యార్థి రితిక్ మిశ్రా ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. పరీక్ష రద్దుతో తీవ్ర మానసిక వేదనకు గురైన రితిక్ బలవన్మరణానికి పాల్పడినట్లు బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. విద్యార్థి ఆత్మహత్య ఘటనపై ప్రతిపక్ష పార్టీలు, పలువురు రాజకీయ ప్రముఖులు స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రితిక్ మృతిపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీలో నీట్ విద్యార్థి రితిక్ మిశ్రా ఆత్మహత్య చేసుకోవడం అత్యంత హృదయ విదారకమని ప్రియాంక గాంధీ అన్నారు. దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నీట్ పరీక్ష రద్దు కావడంతో రితిక్ తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురయ్యాడని విద్యార్థి తల్లిదండ్రులు చెబుతున్నారని ప్రియాంక అన్నారు. పరీక్షల్లో విచ్చలవిడిగా పెరిగిపోతున్న అవినీతి యువత ప్రాణాలను బలి తీసుకుంటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని మండిపడ్డారు. ఈ పేపర్ లీక్‌ల పరంపర ఎప్పుడు ఆగుతుంది? అంటూ ప్రశ్నించారు. దీనికి ఎవరు జవాబుదారీతనం వహిస్తారని ప్రియాంక గాంధీ మండిపడ్డారు. కాగా, నీట్ పరీక్ష రద్దుతో తీవ్ర ఆవేదనకు గురైన యూపీకి చెందిన రితిక్ మిశ్రా నిన్న (గురువారం) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇప్పటికే రెండు సార్లు నీట్ రాసిన విద్యార్థికి సీటు రాలేదు. మూడోసారి అయినా సీటు వస్తుందని భావించిన యువకుడికి పరీక్ష రద్దు షాక్ ఇచ్చినట్లు అయ్యింది. దీంతో అతడు బలవన్మరణానికి పాల్పడ్డాడు.

## పార్లమెంటరీ నిబంధనలకు విరుద్ధంగా రాహుల్ విదేశీ పర్యటనలు.. కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శుక్రవారనాడు ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటరీ నిబంధనలను రాహుల్ పాటించాలని, నిబంధనల ప్రకారం విదేశీ పర్యటనలకు ముందు లోక్‌సభ లేదా రాజ్యసభ సెక్రటేరియట్‌కు ఆ వివరాలు తెలియజేయాల్సి ఉంటుందని శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. రాహుల్ విదేశీ పర్యటనలు చేసే హక్కును తాము నిరోధించడం లేదని, అయితే సమాచారం మాత్రం ఇవ్వాలని కోరుతున్నామని కిరణ్ రిజిజు చెప్పారు. 'ప్రతి ఎంపీ విదేశీ పర్యటనలకు వెళ్లొచ్చు. కానీ మూడు వారాల ముందు సమాచారం ఇవ్వాలి. రాహుల్ గాంధీని ఆహ్వానించే ఏజెన్సీలు, సంస్థలు ఆ ఖర్చులు పెట్టుకోవచ్చు. అయితే అది విదేశీ కంట్రిబ్యూషన్ (నియంత్రణ) చట్టం కిందకు వస్తుంది. అందువల్ల ఆ సమాచారాన్ని హోం శాఖకు షేర్ చేయాల్సి ఉంటుంది' అని అన్నారు. రాహుల్ గాంధీ 2004లో తొలిసారి ఎంపీ అయినప్పటి నుంచి 54 సార్లు విదేశీ పర్యటనలు చేసినట్టు రిజిజు చెప్పారు. '54 పర్యటనలకే అది పరిమితం కాదు. ఎన్నిరోజులు ఆయన విదేశాల్లో ఉన్నారు, ఖర్చుల సంగతేమిటి? ఇవన్నీ లెక్కల్లోకి వస్తాయి. ఆ దృష్ట్యా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నిబంధనలు పాటించి తగిన సమాచారాన్ని అధికారులకు ఇవ్వాలి. మూడు వారాలకు ముందే ప్రతిపాదిత పర్యటనను లోక్‌సభ స్పీకర్‌కు చెప్పాలి. విదేశీ అతిథ్యాన్ని ఆయన అంగీకరించి ఉంటే ఆ విషయాన్ని ఎఫ్‌సీఆర్ఏ కింద హోం శాఖకు తెలియజేయాల్సి ఉటుంది' అని వివరించారు. చట్టం అనేది అందరికీ సమానమేనని, కేవలం లోక్‌సభ విపక్షనేతను ఉద్దేశించి తాను ఈ విజ్ఞప్తి చేయడం లేదని చెప్పారు. దేశంలో అమల్లో ఉన్న చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు.

## యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్: రాజ్‌నాథ్

పుట్టపర్తి, న్యూస్‌వార్ ప్రతినిధి

యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్ అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. ఆర్థిక, వ్యవసాయ శాఖల్లో డ్రోన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఏపీలో రూ. 480 కోట్లతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రారంభిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈ రోజు(శుక్రవారం) పుట్టపర్తిలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీఎం చంద్రబాబు పర్యటించారు. పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. రూ. 15,803 కోట్లతో చావీజూ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. పుట్టపర్తి - కోడూరు రోడ్డులోని 130 ఎకరాల విస్తీర్ణంలో డిఫెన్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. ఆయుధ ఉత్పత్తిలో స్వావలంబన దిశగా భారత్ అధ్యయనం చేస్తోందని తెలిపారు. రక్షణ శాఖలో సంపూర్ణ స్వావలంబన సాధించాలనేది కేంద్ర లక్ష్యమని ఉద్ఘాటించారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య అంతరం తగ్గించడానికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. డ్రోన్ హబ్‌గా కర్నూలు ఉంటుందని స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు.

## అందుకే వాళ్లకు వణుకు పుడుతుంది: టీపీసీసీ చీఫ్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు దొంగ ఓట్లతో గెలిచారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. అందుకే వాళ్లకు వణుకుపుడుతుందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డితో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరగనున్న సర్ ప్రక్రియపై సుదర్శన్ రెడ్డితో వారు చర్చించారు. అనంతరం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. 14 రాష్ట్రాల్లో సర్ ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. దుర్మార్గంగా ఓట్ల ప్రక్రియ జరిగిందంటూ మండిపడ్డారు. అందుకు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలే నిదర్శమన్నారు. దేశంలో 8.2 కోట్ల ఓట్లు జోడిస్తే.. 5.90 లక్షల ఓట్లు తొలగించారని విమర్శించారు. బెంగాల్‌లో రాజకీయ సమీకరణాలు మారి అధికారంలోకి రావాల్సిన పార్టీలు ఓటమి పాలయ్యాయన్నారు. బెంగాల్‌లో 90 లక్షల ఓట్లు తొలగించి.. 60 లక్షలు కలిపారని చెప్పారు. తెలంగాణలో వచ్చే రెండు ఏళ్లలో ఎన్నికలు లేవన్నారు. ఈ నేపథ్యంలో సర్ ప్రక్రియ ఏడాది జరపాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ని తాము కోరామని టీపీసీసీ చీఫ్ తెలిపారు. పేదల ఓట్లు తొలగిస్తే వారు సరైన డాక్యుమెంట్లు ఇవ్వలేరన్నారు. ఈ నేపథ్యంలో అందుకు 3 నెలలు సమయం ఇవ్వాలని చెప్పారు. మూడు సార్లు బీఎల్‌వో (దీూ)లు.. వారి ఇంటికి వెళ్లి పరిశీలన చేయాల్సి ఉందని తెలిపారు. కొన్ని చోట్ల బయట దేశస్థులు ఉన్నారనే నెపంతో ఓట్లు తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా జరగాల్సి ఉందని ఆకాంక్షించారు. బీజేపీకి పడని ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఎవరి ఓట్లు వారే కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. జూన్ 25 నుంచి తెలంగాణలో ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. జూలై 24 దాకా ఓటర్ల వివరాల సేకరణ ఉంటుందన్నారు. అక్టోబర్ 1వ తేదీన ఓటర్ల జాబితా ప్రచురణ చేస్తారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు.

## ఇంధన ధరలు పెంపును రాజకీయంగా వాడుకుంటున్న పార్టీలు: మంత్రి కిషన్ రెడ్డి ఫైర్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పని పాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు. అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనివార్యమైందన్నారు. అంతేకానీ ఇది ప్రజల మీద భారం వేసేందుకు కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. క్రూడాయిల్ దిగుమతికి భారీగా ఖర్చు అవుతుందని వివరించారు. అందుకోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరించారు. పెట్రోల్, డీజిల్ లీటర్ ధరలు రూ. 3కు పైగా పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. ఈ పెంచిన ధరలు ఈ రోజు (శుక్రవారం) ఉదయం 6.00 గంటల నుంచి అమల్లోకి వస్తాయని తెలిపాయి. వీటి ధరలు పెంచడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

## అజ్ఞాతంలో బండి భగీరథ్.. స్పందించిన బాధితురాలి తల్లి

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు అయింది. దీంతో అతడిని వెంటనే అరెస్ట్ చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. బండి భగీరథ్ విచారణకు హాజరు కావాలంటూ ఇప్పటికే పోలీసులు నోటీసులు జారీ చేశారు. తనకు రెండు రోజుల సమయం ఇవ్వాలంటూ వారిని బండి భగీరథ్ కోరారు. ఈ నేపథ్యంలో బాధితురాలి తల్లి శుక్రవారం లేఖ విడుదల చేశారు. చట్టానికి అనుగుణంగా మైనర్ బాలిక గుర్తింపును గోప్యంగా ఉంచుతున్నామని స్పష్టం చేశారు. తన కుమార్తెకు రక్షణ, గౌరవం, భవిష్యత్తు కావాలనే ఉద్దేశంతో ఈ ప్రకటన చేస్తున్నామని వివరించారు. తమది సాధారణ మధ్య తరగతి కుటుంబమని తెలిపారు. రాజకీయ లేదా ఆర్థిక ప్రభావం కోసం.. ప్రతీకారం లేదా ప్రచారం కోసం కాదని.. న్యాయం కోసమే ఈ ప్రకటన విడుదల చేస్తున్నట్లు ఆమె వివరించారు. మౌనం కంటే నిజం చెప్పడం అవసరమని తాను భావించానని ఈ సందర్భంగా బాధితురాలి తల్లి పేర్కొన్నారు. 2025లో బండి భగీరథ్‌తో పరిచయం ఏర్పడిందని తన కుమార్తె తనకు తెలిపిందన్నారు. తమ కుమార్తెకు చదువుపై దృష్టి తగ్గేలా చేసి, శారీరక సంబంధానికి ఒత్తిడి తెచ్చారంటూ బండి భగీరథ్‌పై బాధితురాలు తల్లి మండిపడ్డారు. 2025, డిసెంబర్ 31 రాత్రి నుంచి 2026, జనవరి1వ తేదీ తెల్లవారుజాము వరకు మొయినాబాద్‌లో జరిగిన ఘటనలను ఈ సందర్భంగా బాలిక తల్లి వివరించారు. మద్యం సేవించమని ఒత్తిడి చేసి, బలహీన పరిస్థితిలో అనుచిత ప్రవర్తనకు తమ కుమార్తెను బండి భగీరథ్ గురి చేశాడన్నారు. ఈ ఘటనతో తన కుమార్తె తీవ్ర భయం, అవమానం, మానసిక వేదన అనుభవించిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని, నిజాలు బయటకు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తన కుటుంబం వద్ద వాట్సాప్ చాట్స్, మెసేజ్‌లు, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఆధారాలు కూడా ఉన్నాయని బాధితురాలి తల్లి వెల్లడించారు. అలాగే భగీరథ్ చాటింగ్‌లో క్షమాపణలు చెప్పడం, ఎమోషనల్‌గా ఒత్తిడి చేయడం చేశారని బాధితురాలి తల్లి వాపోయారు. డిజిటల్ ఆధారాలను భద్రపరచి ఫోరెన్సిక్ పరీక్షలకు పంపాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. జనవరిలో బ్రేకప్ తర్వాత బాలిక మానసిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతిందన్నారు. ఆనందంగా ఉండే తమ కుమార్తె పూర్తిగా మౌనంతో కుంగిపోయిందని తెలిపారు. ఆ సమయంలో నిందితుడి నుంచి తమకు పలుమార్లు కాల్స్ వచ్చాయని గుర్తు చేశారు. భగీరథ్ మెసేజ్‌ల వల్ల తమ కూతురు మానసికంగా కుంగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 మార్చి, ఏప్రిల్‌లలో చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు తాము ముందుకు వెళ్లామని వివరించారు. ఆ సమయంలో పరోక్ష ఒత్తిళ్లు, రాజీ ప్రయత్నాలు, కేసు పెట్టవద్దంటూ తమకు అభ్యర్థనలు వచ్చాయన్నారు. ఏప్రిల్ 21వ తేదీ తమ కుటుంబంపై బ్లాక్‌మెయిల్, ఎక్స్‌టోర్షన్ ఆరోపణలతో ఫిర్యాదు నమోదు కావడం భయాందోళనకు గురయ్యామన్నారు. బాధితురాలికి న్యాయం చేయాల్సిన సమయంలో తమ కుటుంబాన్నే నిందితుల్లా చూపించే ప్రయత్నం జరిగిందని వివరించారు. ఏప్రిల్ 22వ తేదీ సంగప్ప అనే వ్యక్తి తమ ఇంటికి వచ్చి మాట్లాడాడని బాధితురాలి తల్లి చెప్పారు. ఏప్రిల్ 23వ తేదీన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను తాము కలిశామన్నారు. భరోసా కోసం వెళ్లినా తమను భయపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుంచి తమ కుటుంబం నిరంతర భయం, భావోద్వేగ ఒత్తిడిలతో జీవిస్తోందని పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. 2026, మే 8న పేట్ బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించి పోక్సో చట్టం కింద ఫిర్యాదు చేశామని బాధితురాలి తల్లి తెలిపారు. మైనర్ బాలిక కేసు అయినప్పటికీ ఐదు గంటలకుపైగా తాము పోలీస్ స్టేషన్‌లో వేచి ఉండాల్సి వచ్చిందన్నారు. జీరో ఎఫ్ఐఆర్‌పై పలుమార్లు ఒత్తిడి చేసిన తర్వాత తమ ఫిర్యాదును పోలీసులు స్వీకరించారని వివరించారు. ఆ సమయంలో తమ కుమార్తె మానసికంగా కుంగిపోయిందని ఆవేదన చెందారు.

## క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలుగా గుర్తించి ముందుకు సాగుతున్నాం: శ్రీధర్ బాబు



హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

జహీరాబాద్ ను పారిశ్రామిక కారిడార్ గా మారుస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గ్రామంలో కాలుష్య నీరు ప్రవహించకుండా రీసైక్లింగ్ చేస్తున్నారని అన్నారు. సంగారెడ్డి జిల్లా తోగర్ పల్లి-అలియాబాద్ లో కెజిఎస్ పరిశ్రమకు మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. యువత నైపుణ్యాలు మెరుగుపర్చి రాష్ట్రాన్ని శక్తిమంతంగా మార్చేందుకు చర్యలు చేపట్టామని, పరిశ్రమలు, పెట్టుబడుల కోసం పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామని తెలియజేశారు. పెట్టుబడుల ద్వారా యువతకు ఉపాధి అవకాశాల కోసం..జాతీయ ఉత్పత్తిలో రాష్ట్రంలో వాటా 10 శాతం ఉండేలా కృషి చేస్తున్నామని అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలుగా గుర్తించి ముందుకు సాగుతున్నామని, వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం తోడ్పాటు కావాలని శ్రీధర్ బాబు కోరారు.

## దేశంలో ఆధునిక డ్రోన్ సిస్టమ్ ఎపిలో తయారైంది: చంద్రబాబు



అమరావతి:

పుట్టపర్తి అనగానే సత్యసాయిబాబ గుర్తొస్తారని, సత్యసాయిబాబా బోధనలతో విశ్వశాంతికి కృషి చేశారని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు కొనియాడారు. పుట్టపర్తి దేశం గర్వించే రక్షణ కేంద్రంగా తయారవుతుందని తెలిపారు. పుట్టపర్తిలో ఎఎం సిఎ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం గర్వంగా ఉందని అన్నారు. పుట్టపర్తి లో ఎఎంసిఎ ప్రాజెక్టును రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ భారతీయులకు గర్వకారణం అని భవిష్యత్ లో ఏర్స్పేస్ సిటీ ఏర్పాటవుతుందని, రాయల్ ఎన్ ఫీల్డ్ కూడా రాయలసీమకు వస్తోందని తెలియజేశారు. రతనాల సీమ రాయలసీమ ఒక దశలో కరువుసీమగా మారిపోయిందని ఆవేదనవ్యక్తం చేశారు. యుద్దాల్లో వాడే డ్రోన్ కర్నూలు లో తయారు చేయడం ఎపికి గర్వకారణం అని దేశంలో ఆధునిక డ్రోన్ సిస్టమ్ ఎపిలో తయారైందని, రాయలసీమలో ఐరన్, ఓర్, టైమ్ స్టోన్ ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశామని, ఇప్పుడు అదే స్పీడ్ తో ఫైటర్ జెట్ కూడా వస్తుందని చెప్పారు. సీమలో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటామని, అవకాశాలు తీసుకొస్తామని, వినియోగించుకునే బాధ్యత ప్రజలదని సూచించారు. పుట్టపర్తికి రూ.లక్ష కోట్లు పెట్టుబడులు రాబోతున్నాయని చంద్రబాబు నాయుడు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# హామీల అమలే దళపతికి సవాలు

తమిళనాడు ప్రభుత్వం ప్రస్తుత రుణభారం 9.30 లక్షల కోట్లు. ఇంకో లక్షన్నర కోట్ల అప్పుకు స్టాలిన్ ప్రభుత్వం మార్చి నెలలో ప్రయత్నించింది. సిఎం సీటు ఎక్కగానే విజయ్ అన్న మొదటి మాట ఈ అప్పుల కుప్ప గురించే. హామీల గురించి వేగిరపడొద్దని ప్రజలకు పరోక్ష విన్నపంలా ఆ మాటలున్నాయి. తమిళనాడు గత ఏడాది బడ్జెట్ రూ. 3.44 లక్షల కోట్లు. అందులోంచి సిబ్బంది జీతాలు, పింఛన్లు, వడ్డీల కింద 60% వెళ్ళిపోతుంది. మిగిలిన లక్ష కోట్లతో సర్కారు నడవలేక అప్పులు పెంచుకుంటూ పోతోంది. ఇప్పుడు విజయ్ పెంచిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వానికి ఏడాదికి మరో లక్ష కోట్లు అవసరమని విశ్లేషకుల అంచనా. మన దగ్గర పెంచిన హామీలను వేరవేర్చలేక కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లకే బేజారు అవుతోంది. విద్యార్థులు ఫీజు బకాయిలు, ఉద్యోగుల జీతాల పెంపు, పెన్షనర్ల సొమ్ము చెల్లింపు.. ఇలా ఎన్నో నిలిపివేతలపై కోర్టు ప్రభుత్వాన్ని నిలదీస్తోంది. విజయ్‌కి కూడా ముందు ముందు ఇదే పరిస్థితి ఆయనకు కూడా ఎదురవుతుంది. రాష్ట్రంలో ప్రతి పనికీ వసూలు చేస్తున్న 30% స్టాలిన్ టాక్స్‌ను రూపుమాపితే చాలు అని అన్నారు. ప్రమాణ స్వీకారం చేశాక తొలి ప్రసం గంలోని ఆయన ప్రజల సొమ్మును తాకను, తాకనివ్వను అన్నారు. పూర్తి మెజారిటీ లేని ఆయన హ్యాండీ క్యాప్డ్ సిఎం కిందే లెక్క. నిజానికి గద్దె పైకి ఎవరొచ్చినా నాయకుల, అధికారుల కమీషన్లు ఆపలేరు. అందరూ ఆ తానులోని ముక్కలే. విజయ్ కోసం ఎవరూ కొత్తగా పుట్టుకు రాలేదు. విజయ్ తమిళ ప్రజలకిచ్చిన హామీలను చూస్తే రాజకీయాల్లోకి కొత్త తరం వచ్చిందన్న సంతోషం ఆవిరవుతుంది. కుటుంబ మహిళలకు ఇచ్చే సహాయం నెలకు రూ. 1000 ఉంటే దాన్ని రూ. 2500 చేశారు. చిన్న రైతులకు పంట రుణ మాఫీ ప్రకటించారు. వృద్ధాప్య, వితంతు పింఛన్లను రూ. 1200 నుండి రూ 3 వేలు చేశారు. 100 యూనిట్ల ఉచిత కరెంటును 200 యూనిట్లకు మార్చారు. మెజారిటీకి పది సీట్ల దూరంలో ఆగిపోయిన టివికె దళపతి విజయ్ చివరకు తమిళనాడు ముఖ్యమంత్రి పీఠాన్ని అందుకున్నారు. పార్టీ పెట్టిన రెండేళ్లలోనే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఇంతటి విజయాన్ని కైవసం చేసుకోవడం ఆషామాషీ కాదు. డెబ్బై ఏళ్ల నుండి పాలకుల వయసు యాభై, అరవైలకు దిగిరావడం దేశానికి ఓ మంచి పరిణామం. యువ రక్తపు ఆలోచనల్లో, పాలనలో, నిర్ణయాల్లో ఆధునికత, వేగం ఉంటాయి. కొంగ్రొత్త విధానాలకు పాలనలో చోటు లభిస్తుంది. నేటి తరం గద్దెనెక్కితే పాత వాసనలు పోయి.. ప్రభుత్వంపై, ప్రజలపై అనవసరపు భారాలు తగ్గి నూతన ఆర్థిక, సామాజిక విధి విధానాలతో కొత్త పుంతలు తొక్కాలి. వయసు మీరిన నేతల పాలనను మారిపోయి రాష్ట్ర ఆర్థిక పుష్టి పెరిగేలా.. టివికె దళపతి విజయ్ తమిళ నేలపై సరికొత్త మార్పును అందించే విత్తనాలనేమీ చల్లలేదు. అందరి మాదిరే అలవి కానీ జనాకర్షక హామీల బాటలోనే విజయ్ నడిచారు. నటుడైన ఆయనకు ఎన్నికల్లో యువత తోడుంటే.. పెంచిన, కొత్త ధన సహాయ పథకాలకు కుటుంబాలు మద్దతునిచ్చాయి. ఫిబ్రవరి 2024 లో పార్టీ ఆరంభించిన ఆయన తొలి సభకు 8 లక్షల మంది వచ్చారని అంచనా. ఎన్నడూ ప్రజల్లోకి రాని సినిమా హీరోను చూడడానికి యువత ఎగబడడం మామూలే. ఆ సంఖ్యను నమ్మి ఎన్నికల్లో విజయాన్ని ఊహించడం అంటే తప్పులో కాలేసినట్లే. మన తెలుగు హీరోలు ఆరంభించిన పార్టీలు పెట్టిన సభలకు జనం జాతరలా తరలి వచ్చారు. ఆ లెక్క బ్యాలెట్ బాక్సుల వద్ద మారిపోయింది. స్వయంగా పార్టీ మూల స్తంభాలైన వారే ఓటమి పాలయ్యారు. గెలుపు వెనుక 'అభిమానం' తో పాటు 'సంక్షేమ' ఆకర్షణలు కూడా ఉండక తప్పదు. తమిళనాడులో ఎంజిఆర్, తెలుగునాట ఎన్‌టిఆర్ నటులైనా రెండు రూపాయలకు కిలో బియ్యం ఆశ చూపే గెలిచారు. పాత హీరోల జమానాలో ఒకట్రెండు సంక్షేమ పథకాలు ఉండడంతో బడ్జెట్‌పై దాని ప్రభావం తక్కువగా ఉండేది. ఇప్పుడు పోటాపోటీ పథకాలు, ఉన్నవాటి మొత్తాలను పెంచివేయడం వల్ల రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి గుల్ల అవుతోంది. ఈ రోజుల్లో ఉన్న పథకాల్లో మార్పు తేకుండా ఓట్లు సంపాదించినవాడే మొనగాడు. ఓ రకంగా తెలంగాణలో రేవంత్, తమిళనాడులో విజయ్ గెలుపులకు ఆకర్షక పథకాలే మూల ఇంధనం. రాజకీయ పార్టీలకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియంది కాదు, పథకాలు పెంచితేనే గెలుపు సాధ్యమని తెలుసు. అయినా వాటినే గాలాలుగా విసిరి అందలాన్ని అందుకొని తమ పదవీ కాంక్షలను నెరవేర్చుకోగా, చివరకు ప్రజల నెత్తిన పెరిగిన ఆర్థిక భారమే మిగులుతుంది. విజయ్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ తన హామీల అమలుకు రాష్ట్ర ఆదాయం అడ్డంకి కాదన్నారు. రాష్ట్రంలో ప్రతి పనికీ వసూలు చేస్తున్న 30% స్టాలిన్ టాక్స్‌ను రూపుమాపితే చాలు అని అన్నారు. ప్రమాణ స్వీకారం చేశాక తొలి ప్రసంగంలోని ఆయన ప్రజల సొమ్మును తాకను, తాకనివ్వను అన్నారు. పూర్తి మెజారిటీ లేని ఆయన హ్యాండీ క్యాప్డ్ సిఎం కిందే లెక్క. నిజానికి గద్దె పైకి ఎవరొచ్చినా నాయకుల, అధికారుల కమీషన్లు ఆపలేరు. అందరూ ఆ తానులోని ముక్కలే. విజయ్ కోసం ఎవరూ కొత్తగా పుట్టుకు రాలేదు. విజయ్ తమిళ ప్రజలకిచ్చిన హామీలను చూస్తే రాజకీయాల్లోకి కొత్త తరం వచ్చిందన్న సంతోషం ఆవిరవుతుంది. కుటుంబ మహిళలకు ఇచ్చే సహాయం నెలకు రూ. 1000 ఉంటే దాన్ని రూ. 2500 చేశారు. చిన్న రైతులకు పంట రుణ మాఫీ ప్రకటించారు. వృద్ధాప్య, వితంతు పింఛన్లను రూ. 1200 నుండి రూ 3 వేలు చేశారు. 100 యూనిట్ల ఉచిత కరెంటును 200 యూనిట్లకు మార్చారు. పెళ్లి కూతుళ్ళకు 8 గ్రాముల బంగారం, ఓ ఖరీదైన



పట్టు చీర హామీ. ఏడాదికి 6 గ్యాస్ సిలిండర్లు ఉచితం. ఏడాదికి రూ. 15 వేల చొప్పున రైతు భరోసా. నెలకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి. సిఎం సీటు ఎక్కగానే విజయ్ అన్న మొదటి మాట ఈ అప్పుల కుప్ప గురించే. హామీల గురించి వేగిరపడొద్దని ప్రజలకు పరోక్ష విన్నపంలా ఆ మాటలున్నాయి. తమిళనాడు గత ఏడాది బడ్జెట్ రూ. 3.44 లక్షల కోట్లు. అందులోంచి సిబ్బంది జీతాలు, పింఛన్లు, వడ్డీల కింద 60% వెళ్ళిపోతుంది. మిగిలిన లక్ష కోట్లతో సర్కారు నడవలేక అప్పులు పెంచుకుంటూ పోతోంది. ఇప్పుడు విజయ్ పెంచిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వానికి ఏడాదికి మరో లక్ష కోట్లు అవసరమని విశ్లేషకుల అంచనా. మన దగ్గర పెంచిన హామీలను వేరవేర్చలేక కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లకే బేజారు అవుతోంది. విద్యార్థులు ఫీజు బకాయిలు, ఉద్యోగుల జీతాల పెంపు, పెన్షనర్ల సొమ్ము చెల్లింపు.. ఇలా ఎన్నో నిలిపివేతలపై కోర్టు ప్రభుత్వాన్ని నిలదీస్తోంది. విజయ్‌కి కూడా ముందు ముందు ఇదే పరిస్థితి ఆయనకు కూడా ఎదురవుతుంది. ఉచితాలు వద్దే వద్దని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బిఐ మాజీ గవర్నర్లు అంటున్నారు. సుప్రీంకోర్టు సెలవిస్తోంది. ఎవరు ఈ మాటను చెవిన పెట్టడం లేదు. రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన దళపతి కూడా ఉచితాల నిచ్చెనపై అధికారం అందుకుంటే ఇక దేశ రాజకీయాల్లో నవశకం వచ్చేదెన్నడు? 'రోజుకో వాగ్దానాల మృతశిశువును ప్రసవించే ప్రభుత్వానికి ముఖ్యమంత్రులే మంత్రసానులు' అన్నాడు అలిశెట్టి. ప్రజలపై అప్పు భారాన్ని పెంచుతూ పోయే మరో ప్రభుత్వమే వస్తే తమిళ ప్రజలు స్టాలిన్‌ను వద్దనుకుని సాధించిందేమిటి?

# పొదుపు మంత్రంపై కేబినేట్‌లో చర్చ

## వారానికి ఓ సారి వెహికిల్ హాలిడే ప్రతిపాదన

## వర్క్‌ఫ్రమ్‌పైనా మావేశంలో సుదీర్ఘ చర్చ

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించిన పొదుపు చర్యలపై ప్రత్యేకంగా కేబినెట్‌లో చర్చించారు. ఏపీలో ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోంపై చర్చించినట్లు సమాచారం. సూర్యఘర్, పీఎం కుసుంను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దేశాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్‌ల తగ్గింపుతో సరిపోదని.. మరిన్ని పొదుపు చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజలకు ముందుగా అవగాహన కల్పిద్దామని తెలిపారు. వారానికి ఒక రోజు నో వెహికల్ డే పాటిద్దామని పిలుపునిచ్చారు. కొన్ని రోజులు మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడాలని సూచించారు. అవసరమైతే సెక్రటేరియట్‌కి సైకిల్ మీద రావాలని మార్గనిర్దేశం చేశారు. సంక్షోభ నిర్వహణ అందరికీ రావాలని సూచించారు. సంక్షోభాన్ని మేనేజ్ చేయడం అందరు తెలుసుకోవాలని సూచించారు. ఈ విషయంలో మంత్రులు, అధికారులకు బాధ్యత ఉంటుందని తెలిపారు. దేశాన్ని మనం కాపాడుకోవాలని చెప్పారు. అందరం కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని అన్నారు. ఇంకా ఇతర పొదుపు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాడే వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు లేదా.. ఈవీ, సైకిల్ వినియోగించాలని నిర్ణయించారు. జిల్లాల పర్యటనల్లోనూ కాస్ట్ కటింగ్ పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అధిక సంఖ్యలో సమావేశాలు వర్చువల్‌గా నిర్వహించాలని తెలిపారు. ప్రెజెన్స్ అవసరం లేని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. పొదుపు చర్యలని మనం ఒకేసారి ప్రజలకు చెబితే ఇబ్బంది పడతారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. నిదానంగా వెళ్దామని పవన్ కల్యాణ్ సూచించారు. రెండు రోజుల పాటు మనం ప్రజలకు అన్ని పొదుపు చర్యలు వివరిద్దామని సీఎం అన్నారు. అలానే చేద్దామని మిగతా మంత్రులు చెప్పారు. వర్క్ ఫ్రం హోం, కార్ పూలింగ్ పాటించాలని సీఎం సూచించారు. ఆయా శాఖల్లో చేపట్టాల్సిన పొదుపు చర్యలపై కార్యదర్శులు నివేదిక ఇవ్వాలని కోరారు. ఒక కేబినెట్ సబ్‌కమిటీని నియమిస్తే బాగుంటుందని వివరించారు. ముందుగా ప్రజలకు అన్ని విషయాలు విడమర్చి చెబుదామని మంత్రులు ప్రస్తావించారు. ప్రజలకు అవగాహన కలిగించిన తర్వాత మనం ఒక నిర్ణయం తీసుకుందామని డిప్యూటీ సీఎం చెప్పారు. అలాగే చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. కాగా, మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సమయానికి రాకపోవడంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా సమావేశం ఉందని చెప్పిన రాకపోతే ఎలా అని సీరియస్ అయ్యారు. సీరియస్‌నెస్ లేకపోతే ఎలా అని మందలించారు. ఈ భేటీకి సమయానికి రానివాళ్ల పేర్లు రాసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగాల కల్పనపై కీలక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు ఎయిర్‌పోర్ట్ పీపీపీ మోడ్‌లో అభివృద్ధిపై చర్చించారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఓ÷ూఓఇలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక టీంను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలపై మాట్లాడారు. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చారు. పంప్డ్ స్టోరేజీ, బయో గ్యాస్ యూనిట్లకు అనుమతి ఇచ్చారు. శుద్ధ ఇంధనం రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అగ్రిగోల్డ్ కేసులపై ప్రత్యేక బృందాన్ని నియమించాలని మంత్రిమండలి సమావేశంలో నిర్ణయించారు.



## మంత్రులు సైకిళ్లపై సచివాలాయానికి రావాలని సూచన

## ప్రజలకు అవహ్యాన కల్పించాలని నిర్ణయం

# పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసు

## కేసును ఛేదించిన కరీంనగర్ పోలీసులు

## సుబోధ్ గ్యాంగ్ పనిగా గుర్తించి అరెస్ట్

## మీడియా ముందుకు ముగ్గురు దోపిడీ దొంగలు

## రెక్కీ నిర్వహించి దోపిడీకి పాల్పడ్డట్లు ఎస్పీ వివరణ

**కరీంనగర్,**

కరీంనగర్ పట్టణంలోని పీఎంజే జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపి.. నగలు దోపిడీకి పాల్పడింది సుభోద్ సింగ్ గ్యాంగ్ అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జరిగాసింగ్ అని చెప్పారు. గురువారం కరీంనగర్‌లో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ గౌస్ ఆలం విలేకర్లతో మాట్లాడుతూ ఈ దోపిడీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొత్తం 161.4 తులాల బంగారు ఆభరణాలను ఈ గ్యాంగ్ దొంగతనం చేసిందని వివరించారు. మొత్తం వీటి విలువ రూ. 82 లక్షలు ఉంటుందన్నారు. బిహార్‌కు చెందిన సుభోద్ గ్యాంగ్‌కి.. గోల్డెన్ తీఫ్‌గా పేరుందని గుర్తు చేశారు. పీఎంజే జ్యువెలరీ షాపులో ముందుగా రెక్కీ నిర్వహించి.. అనంతరం ఈ దోపిడీని ఈ గ్యాంగ్ చేసిందన్నారు. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లోని మెహతాబ్ వద్ద ఈ ముఠా సెల్ ఫోన్, సిమ్స్ కొనుగోలు చేసినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్‌లలో బంగారు షాపులపై ఈ గ్యాంగ్ రెక్కీ నిర్వహించిందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జాగీరా సింగ్ సహా ప్రద్యుమన్, మెహతాబ్ ఖాన్‌లను అరెస్ట్ చేశామని సీపీ తెలిపారు. వీరు నకిలీ ఆధార్, నకిలీ బైక్ నెంబర్లు, నకిలీ పేర్లతో తిరుగుతూ ఈ దోపిడీలకు పాల్పడతారని సీపీ గౌస్ ఆలం వివరించారు. రెండు నెలల ముందు ఈ గ్యాంగ్ తెలంగాణకు వచ్చిందని సీపీ గౌస్ ఆలం వివరించారు. ముగ్గురు నిందితులను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మీడియాకు చూపించారు. నిందితులను 12 రోజుల పాటు దోపిడీ దొంగల కేసులో పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. బంగారం దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ ప్రధాన నిందితుడు అని పోలీసులు తెలిపారు. దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందకు ప్రయత్నించారు. దోపిడీకి రెండు నెలల క్రితమే రెక్కీ నిర్వహించారని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్‌పై పలు రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ ఝార్ఖండ్ రాష్ట్రాల్లో సుబోధ్ సింగ్ ముఠా చోరీలకు పాల్పడిందన్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను సీపీ అభినందించారు. పిస్టల్స్‌తో వచ్చిన ఐదుగురు దొంగలు.. సిబ్బందిపై కాల్పులు జరిపి సుమారు కిలోన్నరకుపైగా బంగారం ఎత్తుకెళ్లారు. దొంగలు జరిపిన కాల్పుల్లో షాపు సేల్స్ మేనేజర్ ముస్తాక్ అలీతో పాటు సిబ్బంది కమల్, మధుకర్, సెక్యూరిటీ గార్డు రాజేశ్ తీవ్రంగా గాయపడ్డారు. షాపులోకి ఎంటరైన ఐదు నిమిషాల్లోనే పని ముగించుకున్న దొంగలు.. బయటికి పరుగెత్తి పల్సర్, అపాచీ బైక్‌లపై పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు పది నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన సిబ్బందిని ఆస్పత్రికి తరలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఎంపీ బండి సంజయ్ ఆఫీస్, జిల్లా జడ్జి ఇంటికి సమీపంలోనే సినీ ఫక్కీలో భారీ చోరీ జరగడంతో తీవ్ర కలకలం రేగింది.

# అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీాల్లో వర్షాలు

## 16 నాటికి అండమాన్‌లోకి నైరుతి ప్రవేశం

**విశాఖపట్నం**

నైరుతి బంగాళాఖాతం– పశ్చిమ మధ్య బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఇదే ప్రాంతంలో సముద్ర మట్టానికి 5.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల 48 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు, గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపారు. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, ఈనెల 16 నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులను తాకే అవకాశముందన్నారు. నైరుతి రుతుపవనాలు ఈ నెల 16నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో ప్రవేశించే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారిందని పేర్కొన్నది. గురువారం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఈనెల 22 వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపుతాడని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో నిజామాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్పూర్‌లో 44.4, కామారెడ్డి జిల్లా బిచ్కుందలో 44.2, సిద్దిపేట జిల్లా కోహెడలో 43.9, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 43.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వివరించింది. వచ్చే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వడగాల్పులు ఎక్కువగా ఉంటా యని 11 గంటల తర్వాత బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించింది. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఈ వారంపాటు జాగ్రత్తగా ఉండాలని కోరిం



న్యూస్ వార్
వార్తా పత్రిక

## ఎస్‌సీఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూ ;

ప్రత్యేక నియామక డ్రైవ్, 16 మే 2026:నారాయణపేటలోని శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎస్ సి ఎన్ ఎం) ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో పుస్కల్ అగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సహకారంతో 16-05-2026 తేదీన ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు కళాశాల ప్రాంగణంలో క్యాంపస్ ఇంటర్వ్యూ మరియు ప్రత్యేక నియామక డ్రైవ్ నిర్వహించబడుతుంది. ఈ నియామక కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో మొత్తం 60 ఉద్యోగ ఖాళీలు అందుబాటులో ఉన్నాయి. ఎంపికైన అభ్యర్థులు సేల్స్ మరియు మార్కెటింగ్ విభాగంలో పనిచేయనున్నారు.

ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా మార్కెటింగ్ రంగంలో అనుభవం ఉన్న వారు ఇంటర్వ్యూకు హాజరు కావడానికి అర్హులు. ఉద్యోగ ప్రాంతాలు మక్తల్, ఐజ , జహీరాబాద్ మరియు ప్రగ్నాపూర్ ప్రాంతాల్లో ఉంటాయి. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15,000/- వేతనంతో పాటు టిఎ,డిఎ మరియు పనితీరు ఆధారిత ఆకర్షణీయమైన ఇన్సెంటివ్‌లు అందజేయబడతాయి. ఆసక్తి గల అభ్యర్థులు తమ అప్‌డేటెడ్ రెజ్యూమ్‌తో నేరుగా కళాశాలకు వచ్చి ఇంటర్వ్యూకు హాజరు కావాలని ప్లేస్‌మెంట్ సెల్ కోరింది. విద్యార్థులు మరియు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఐతీ. మెర్సీ వసంత మేడం సూచించారు.

మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : షైక్ సుజాత్ అలీ సార్ 8801263821 9966074263 9966929212 ప్రిన్సిపాల్ ఎస్‌సీఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నారాయణపేట.

## జిల్లాలో ప్రశాంతంగా ధాన్యం కొనుగోలు...- కలెక్టర్ ప్రతిమాసింగ్.....

పౌరసరఫరాల,రెవిన్యూ, పోలీస్, సహకార, డి ఆర్ డి ఓ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల పటిష్ట పర్యవేక్షణ, 29,670 మంది రైతుల నుండి 1,32,992.760 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.14,966 రైతులకు 171.91 కోట్ల రూపాయలు ఎకౌంట్లో జమమెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.జిల్లాలో ప్రశాంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ ప్రతిమాసింగ్ స్పష్టం చేశారు.మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 29,670 మంది రైతుల నుండి 1,32,992.760 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని14,966 రైతులకు 171.91 కోట్ల రూపాయలు ఎకౌంట్లో జమ చేశామన్నారు.

## ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక...

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీకి శుక్రవారం నాడు సంఘం కార్యాలయం వద్ద సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ధన్వాడ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా అచ్చిబాబు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సాయిబాబా, కార్యదర్శిగా సందరాజు ఎన్నికయ్యారు. అదేవిధంగా డైరెక్టర్లుగా రాము, బాలరాజు, బాలయ్య ,అశ్విని మంజుల నీరటి బాబాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలో పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధన్వాడ మండల పరిధిలోని యమునోనిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భారతి సచిన్, ఎద్దుల రాఘవేంద్ర, నారాయణ,అదేవిధంగా మాజీ చైర్మన్ రామచంద్రయ్య ఉపాధ్యక్షులకు కమిటీ డైరెక్టర్లకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సంఘం సభ్యులకు శాలువాలతో పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పి వెంకటేష్, శివరాములు రామచంద్రయ్య,నరేష్, నాగరాజు కథలప్ప మంజుల లక్ష్మి రాములు బాలరాజు చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎండల్లో జనగణన విధులు... వెంటనే బడిబాటా?

### ఉపాధ్యాయులపై భారం మోపొద్దు --

### జూన్ 12 నుంచి కార్యక్రమం నిర్వహించాలి

### టీఎస్ యుటీఎఫ్ గండీడ్

### మండల నాయకుల డిమాండ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితుల్లో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టడం ఉపాధ్యాయులపై అదనపు భారం మోపినట్లేనని టీఎస్ యుటీఎఫ్ గండీడ్ మండల అధ్యక్షుడు గంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పగిడ్యాల బోరు కృష్ణయ్య విమర్శించారు. బడిబాట కార్యక్రమాన్ని తక్షణమే వాయిదా వేసి జూన్ 12 నుంచి నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం మండుతున్న ఎండల మధ్య ఉపాధ్యాయులు జనగణన (సెన్సస్) విధుల్లో నిమగ్నమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాంటి సమయంలోనే బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలనే నిర్ణయం సరైనది కాదన్నారు. ఒకవైపు ప్రభుత్వ విధులు, మరోవైపు బడిబాట కార్యక్రమం కారణంగా ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా నిర్వహించే బడిబాట కార్యక్రమం ఎంతో ముఖ్యమైనదేనని, అయితే దానికి సరైన సమయం, ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు కనీస విశ్రాంతి లేకుండా వరుస కార్యక్రమాలు అప్పగించడం వల్ల విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముందని హెచ్చరించారు. ఉపాధ్యాయుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్సీలు ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించకపోవడం బాధాకరమని వారు విమర్శించారు. ఉపాధ్యాయుల సంక్షేమం, పని భారం, విధుల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. వెంటనే బడిబాట కార్యక్రమాన్ని వాయిదా వేసి జూన్ 12 నుంచి ప్రారంభించేలా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల గృహప్రవేశాలు





చౌటుప్పల్ మే 15 (న్యూస్ వార్)

మున్సిపాలిటీలో ఇందిరమ్మ గృహ పథకం కింద నిర్మించుకున్న లబ్ధిదారులు గృహప్రవేశాలు చేస్తున్నారు. 10వ వార్డులో రాపర్తి మంజుల సైదులు గౌడ్ దంపతులు 20వ వార్డులో ఎండి పర్వీన్ మరియు ఎస్.కె ఫరీన్ ఇలా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు కౌన్సిలర్ రమ్య తో కలిసి మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావనిరమేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి సొంతింటి కల నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా మంజూరు చేసి వారి కలలను నెరవేరుస్తుందన్నారు. దశల వారీగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. వీరితో వైస్ చైర్మన్ గోశిక వినయ్, ఎండి అన్నో భాయ్, చింతల ఉమామహేశ్వరి సాయిలు, బాబా షరీఫ్, పస్తం గంగా రాములు, షాదీఖానా చైర్మన్ షేక్ కరీం, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు కొనం వినోద, నాయకులు దీప రాజు పదో వార్డ్ అధ్యక్షులు పోలోజు శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు కానుగు మధు, రాపర్తి వెంకటేశం ఉడుగు వెంకటేశం గౌడ్, చోటే బాయ్, ఎండి వాయిదా, మిర్యాల సునీత పాల్గొన్నారు

# జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కు ప్రజా సమస్యలపై వినతి పత్రం అందజేసిన బీసీవై పార్టీ నాయకులు

హైదరాబాద్ మే 15 (న్యూస్ వార్ )



బిసి వై పార్టీ తెలంగాణ నాయకులు ఈరోజు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీమతి చంద్రకళ గారిని కలిసి ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. పేద ప్రజలు నివసించే కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, చెత్త సమస్య, కాలువల శు భ్రత, వీధి దీపాల ఏర్పాటు, పట్ల శ్రద్ధ వహించాలని అలాగే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలియజేశారు అందుకు సంబంధిత అధికారులు కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పీఏసీ మెంబర్ డాక్టర్ చిలుకల శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు. తదనంతరం జరిగిన పార్టీ సమావేశంలో రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా హైదరాబాద్ మహానగరంలో ప్రజల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, నిరుద్యోగం, పేదల గృహ సమస్యలు వంటి అంశాలు ప్రభుత్వం పరిష్కరించే విధంగా కార్యాచరణ చేపడుతున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్రవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తుందని గ్రామస్థాయి నుండి నగర స్థాయి వరకు ప్రజాస్వామ్యస్యలపై స్పందిస్తూ బహుజనులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని లక్ష్యంతో పార్టీ ముందుకు వెళుతుందని ఆయన పేర్కొన్నారు ఈ సమావేశంలో ఆర్ వి కరుణ బీసీవై పార్టీ తెలంగాణ జిహెచ్ఎంసి కన్వీనర్ తేజో విజయ కుమారి, మేకల కార్తీక్ యాదవ్, వివేక్ యాదవ్, తీగల అశోక్ కుమార్ మొదలైన వారు పాల్గొన్నారు

# రైతుల సమస్య కాంగ్రెస్‌కు, బీజేపీకి పట్టింపు లేదు..

### ఎవరి ధాన్యం వారే తరలించుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

### బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

ఆరుగాలం కష్టపడి పండించిన పంట విక్రయించుకో వాడానికి రైతులు పడిగాపులు కాస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి. జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది కన్నా మెరుగైన రీతిలో కొనుగోలు చేపట్టాలి.గతేడాది రెండున్నర లక్షల ధాన్యం సేకరిస్తే ఈ ఏడాది లక్ష 20వేలు కొనుగోలు చేశారు.దాన్యం రవాణా చేసేందుకు లారీలు ఎందుకు తగ్గిపోయినాయి. అధికారులకు అవగాహన ఉండాల్సిన అవసరం లేదా..క్వింటాల్ కు అదనపు తూకంతో రైతులు నష్టపోతున్నారు.ధాన్యం రవాణా చేసేందుకు లారీలు కమరుగై, ట్రాక్టర్లు కనపడుతున్నాయి..తూకం వేసేందుకు గన్ని బ్యాగులు లేవు. ఎవరి ధాన్యం వారే తరలించుకోవాల్సిన దుస్థితి నెలకొంది.జగిత్యాల మార్కెట్ యార్డ్ లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తర్వాత మంత్రి లక్ష్మణ కుమార్, ఎమ్మెల్యే సైతం సందర్శించారు. వ్యవసాయ మార్కెట్లో మున్సిపల్ నిర్మించిన మూడు మార్కెట్లు అందుబాటులో ఉన్నాయి.ఇక్కడే నిల్వ చేసుకోవచ్చు.. అవసరం ఐతే నేట్టింగ్ వేసుకోవచ్చు అని కలెక్టర్ కు విన్నవించినా..కలెక్టర్ కి పరిస్థితులపై అవగాహన లేకపోతే సలహాలు స్వీకరించండి..మార్కెట్లో వేజ్ నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణం బిల్లులు రాలేదని కాంట్రాక్టర్ సిమెంట్, స్టీల్ నిల్వ చేశారు. ఆరు నెలలు గడుస్తున్న స్పందన లేదు..ప్రైవేట్ కాంట్రాక్టర్ సామాగ్రి నిల్వ చేసేందుకు రైతుల ను ఇబ్బంది పెడతారా అని ప్రశ్నించారు.మార్కెట్ ను మంత్రి లక్ష్మణ్ కుమార్ సైతం పరిశీలించారు.ధాన్యం తూకంలో జాప్యం..రవాణాలో, అన్లోడింగ్ ఆలస్యనికి పాలన అధికార యంత్రాంగమే బాధ్యులు..నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు..ఎంత మంది అధికారుల పై చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు కేంద్రీయ విద్యాలయం కేంద్రం కేటాయించిందిస్థలం కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత..రైతుల సమస్య కాంగ్రెస్ కు, బీజేపీ కి పట్టింపు లేదు.. ఎమ్మెల్యే స్థలం కేటాయింపు కోసం మంత్రులకు ఉత్తరాలు రాసినా అంటే.. ప్రేమ సందేశాల లేఖల పెద్ద ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే 24 గంటలు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో కాపాడుతుంటాడు...వాలంతరీ కి ముఖ్యమంత్రి చైర్మన్..ప్రజా అవసరాల కోసం స్థలాన్ని వినియోగించే అధికారం సీఎం కు ఉంది..సీఎం రేవంత్ రెడ్డి విచక్షణ అధికారంతో రాజేంద్ర నగర్ లోని వ్యవసాయ కళాశాల స్థలాన్నీ జ్యుడిషియల్ కు 100 ఎకరాలు కేటాయించారు.స్థలం కేటాయించాలని నేను మంత్రికి రాసిన..అని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.ధన్యం సేకరణ పై ఎం పీ అరవింద దృష్టి పెట్టాలి కలెక్టర్ తో సమీక్షించాలి.కేంద్రీయ విద్యాలయం స్థలం కేటాయించాలని ఎం పీ అరవింద నేరుగా సి ఎం ను కలవాలి..మోదీ రేవంత్ రెడ్డి బడే బాయి.. చోటే భాయి అని మాట్లాడుకుంటున్నారు..ఎమ్మెల్యే లేఖలతో పని కాదు.. సీఎం రేవంత్ రెడ్డి ను కలిస్తే అర నిమిషంలో మంజూరు ఇస్తారు..ఎమ్మెల్యే కేంద్రీయ విద్యాలయం కోసం స్థలం కేటాయింపు పోరాడి సాధించినట్టు ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారు.ఎమ్మెల్యే చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,